


www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 19 | ఏప్రిల్ | 2025 పేజీలు 8

# రైతు కంట కన్నీరు..!



**-రైతుతో చెలగాటమాడుతున్న ప్రకృతి**
**-అకాల వర్షాలకు దెబ్బతిన్న ధాన్యం, మొక్కజొన్న రైతులు**

**ప్రజాపక్షం/ఖమ్మం :** అన్నదాతతో ప్రకృతి చెలగాటమాడుతుంది. గడిచిన దశాబ్ద కాలంలో రైతుకు సహకరించని ప్రకృతి రైతులను తీవ్రంగా నష్టపరుస్తుంది. అతివృష్టో, అనావృష్టితోనో వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా నష్టపరుస్తుంది. ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ప్రారంభంలో అతివృష్టితో దెబ్బతీసిన

మిగతా 2లో..

## గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

**-చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు టెండర్లు**
**-మధిర నియోజక వర్గ సమీక్షా సమావేశంలో భట్టి**



**ప్రజాపక్షం/ఖమ్మం :** మధిర నియోజక వర్గానికి ఇందిరా కో ఆపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకమని ఈ పథకం ద్వారా మంజూరైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మధిర నియోజక వర్గ అధికారులతో అభివృద్ధి పనులకు సంబంధించి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇందిరా కో ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని అదనపుకలెక్టర్ స్థాయి అధికారితో పాటు డిఆర్‌డిఏ పిడి పర్యవేక్షణలో కొనుగోలు జరగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశించారు. ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలనేది లబ్ధిదారుల ఇష్టానికి వదిలేయాలని, 20వేల మంది లబ్ధిదారులు 40వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెల పోషణపైన

మిగతా 2లో..

## ప్రణాళికాబద్ధంగా ఖమ్మం అభివృద్ధి



**-నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి**
**-సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ ఐడిసి నిధులు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మంను సుందరంగా తీర్చిదిద్దాలని ప్రణాళికాబద్ధంగా వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి నిధులు తీసుకు వస్తున్నట్లు

మిగతా 2లో..

## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని


2లో

## పెద్దల పొలాల్లో సిసి రోడ్లు.. పేదల వాడల్లో మట్టి రోడ్లు..!



సెంటర్ స్ప్రెడ్

# రైతు కంట కన్నీరు..!

(మొదటిపేజీ తరువాయి)
ప్రకృతి యాసంగి పంటపై అకాల వర్షం రూపంలో దెబ్బతీస్తుంది. గడిచిన నాలుగు రోజులుగా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో వర్షం కురుస్తూ రైతులకు నష్టం కలిగిస్తుంది. లక్షలాది బస్తాల ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దాయింది. కష్టపడి పండించిన ధాన్యం కళ్లేదుటే కల్లాల్లో తడిసిపోతుంటే రైతాంగం కంట కన్నీరు కారుతుంది. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు జరగకపోవడం, కొనుగోళ్లు జరిగినా ధాన్యం తరలింపు ఇతరత్రా జాప్యంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఖమ్మంజిల్లా కల్లూరు మండలం పుల్లయ్యబంజర్ కొనుగోలు కేంద్రంలోనే లక్ష బస్తాల ధాన్యం తడిసిపోయిందంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అవగతమవుతుంది. వరి పొలాలు గాలి దుమారానికి దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంట సైతం తడిసిపోయింది. ప్రతి పాలకుడు రైతే వెన్నెముక, రైతు పక్షపాత ప్రభుత్వమని చెప్పే మాటలు నీటి మూటలవుతున్నాయి. రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎందుకో పాలకులు ముందుకు రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ సబ్సిడీలను పూర్తిగా ఎత్తివేస్తే రాష్ట్రంలో సైతం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పాలకులు విఫలమవుతున్నారు. గతంలో వ్యవసాయ పనిముట్ల మొదలు రసాయనిక ఎరువుల వరకు రైతులకు గత ప్రభుత్వాలు సబ్సిడీలు ఇచ్చేవి. మోడీ పాలనలో వ్యవసాయ సబ్సిడీలను ఎత్తివేయడంతో పాటు పంటల బీమా కూడా కార్పొరేట్ కంపెనీలకు వర ప్రధాయినిగా మార్చారు. ఈ దశలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ, రైతుభరోసా అంటూ ఇచ్చిన హామీల అమలులో సైతం వైఫల్యం చెందింది. ప్రకృతి సహాయ నిరాకరణ, పాలకుల ప్రోత్సాహం లేకపోవడంతో వ్యవసాయ రంగం కుదేలవుతుంది. వ్యవసాయంపై ఆధారపడిన రైతుల కంట కన్నీరు కారుతుంది. ఆ కన్నీరు తుడిచేందుకు ఏ పాలకుడు సిద్ధం కాకపోవడం శోచనీయం. కల్లాల్లో తడిచిన ధాన్యం, మొక్కజొన్నలను వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

(మొదటిపేజీ తరువాయి)
అధికారులు సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరిని ఆహ్వానించాలని సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాలన్నింటిపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైతే ఇతర డెయిరీలను పరిశీలించేందుకు లబ్దిదారులకు అవకాశం కల్పించాలన్నారు. సలహాదారులను నియమించడంతో పాటు డెయిరీ కమిటీ సభ్యులు వారానికి ఒకసారి విధిగా సమావేశమై తగు చర్యలు చేపట్టాలని భట్టి సూచించారు. మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులుగా అభివృద్ధి చేసేందుకు అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని నీటిపారుదల, పర్యాటక శాఖాధికారులను డిప్యూటీ సిఎం ఆదేశించారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్‌కు సంబంధించిన నమూనాలను విక్రమార్క పరిశీలించారు. బయ్యారం, మాటూరు, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో సన్యాసయ్య, సెర్ప్ అధికారి సరిత, నీటిపారుదల శాఖాధికారులు రమేష్‌బాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం అభివృద్ధి






(మొదటిపేజీ తరువాయి)
తెలిపారు. లోటస్ హిల్స్ నందు డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలన్నారు. నది, కాలువలపై ఎటువంటి అక్రమ నిర్మాణాలు, రోడ్లపై ఏ రకమైన మత ప్రార్థన మందిరాలు ఉండవద్దని సూచించారు. అట్టి మందిరాలను ప్రారంభంలోనే అడ్డుకోవాలన్నారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు జీవనోపాధికి ప్రభుత్వ పథకాల ద్వారా సాయం అందించాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకూడదని, నగరం శుభ్రంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 39వ డివిజన్‌లో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, రాపర్తి శరత్, నాయకులు సాధు రమేష్‌రెడ్డి, మందడపు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



ప్రజాపక్షం/ఎర్రుపాలెం : గుడ్ ఫ్రైడే సందర్భంగా అన్ని గ్రామాల్లోని చర్చిల వద్ద క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అయ్యవారిగూడెం రక్షణ గిరి కొండపై ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రక్షణ గిరి కొండ నుండి అయ్యవారిగూడెం చర్చి వరకు సిలువ మార్గం కార్యక్రమాన్ని నిర్వహించారు. విచారణ గురువు ఫాదర్ ఆధ్వర్యంలో జమలాపురం, ఎర్రుపాలెం, బనిగండ్లపాడు, సత్యనారాయణపురం, మామునూరు, భీమవరం, మొలుగుమాడు, రామన్నపాలెం, పెద్దగోపవరం, వెంకటాపురం, తక్కెళ్ళపాడు, రేమిడిచర్ల, బంజర తదితర గ్రామాల చర్చిల్లో సిలువ మార్గం, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి గుడ్ ఫ్రైడే విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో దీక్షాపరులు, సంఘస్తులు, సంఘ కాపరులు, విశ్వాసులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

**-ఘనంగా గురుత్వ స్థాపన, కడరా భోజనం, ప్రేమాగ్ని సాంగ్యాలు**

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల కేంద్రంలోని రోమన్ కతోలిక మిషన్(ఆర్సియం) పునీత పౌలు, పేతురు దేవాలయంలోని పవిత్ర గురువారం రాత్రి 12 మంది క్రైస్తవ భక్తులకు(శిష్యుల)పాదాలను కడగడం, గురుత్వ స్థాపన(గురువుల పండుగ) కడరా భోజనం(శిష్యులతో చివరి కలయిక) ప్రేమగ్ని, దివ్య సత్ర్పసాదం స్థాపించడం పలు పవిత్ర సాంఘ్యాలను నిర్వహించడం జరిగిందని ఆళ్లపల్లి ఆర్సియం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు అన్నారు. ఈసందర్భంగా ఫాదర్ యాకోబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆర్సియం చర్చిల్లోని పవిత్ర గురువారం అర్ధరాత్రి పలు సాంగ్యాలను ఆర్సియం క్రైస్తవ భక్తులకు గురువులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సర్వ మానవాళి పాపాత్ముల పరిహార్థమై, కలవరి సిలువలో బలియాగానికి ముందు 12 మంది శిష్యులతో చివరి కలయికతో పాదాలను కడిగి, గురువుల గురుత్వాన్ని గుర్తు చేస్తూ, గొర్రెపిల్ల బలి యాగాన్ని, అప్పద్రాక్షరసాల్లో స్వయంగా ఏసుప్రభువు రక్తాన్ని, శరీరాలను సేవించాలని క్రీస్తు భగవానుడు లేఖనాల్లో ప్రవచించిన తరహాలో గురువులు క్రీస్తు ప్రభువు స్థానంలో ఉండి, క్రైస్తవ భక్తులకు, విశ్వాసాలను ధృఢపరిచే విధంగా వాక్యోపదేశాలను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ శాంతాల్, దామరిస్, మహిత, ఉమ్మడి ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు కరకపల్లి నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, ఉపదేషులు కిరణ్, నాగేశ్వరరావు, అంతోని, రాములు, ఇందుకుమార్, మహిళా నాయకులు సులోచన, రుక్మిణి, అన్నపూర్ణ, లలిత, జయమ్మ, రాజీ, మంగ, సునీత, యువకులు రమేష్, బాబురావు, చిన్నచారి, మోహన్‌రావు, శివాజీ, బన్నీ, సంజయ్, ఉదయ్ జీవన్, జోజి, నవీన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని
# ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



**ప్రజాపక్షం/లక్ష్మీదేవిపల్లి :** లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు నందు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, లోతువాగు ప్రజల ఆరోగ్య సంరక్షణకు హెల్త్ సబ్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, తాహశీల్దార్ కెఆర్ కెవి ప్రసాద్, డిఎం అండ్ హెచ్ఓ భాస్కరరావు, ఏఈ శివలాల్, శ్రీకాంత్, లగడపాటి రమేష్, పూనెం శ్రీనివాస్, నునావత్ గోవింద్, మిరియాల రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తూ బావిలో పడి యువకుడు మృతి



**ప్రజాపక్షం/బోనకల్:** ప్రమాదవశాత్తూ ఓ యువకుడు బావిలో పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీపురంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాజీపేటకు చెందిన సంచార జీవితం గడుపుతున్న యాకోబు(15) కుటుంబం రెండు నెలల క్రితం చింతకాని పరిధిలోని ప్రొద్దుటూరు వచ్చింది. అక్కడే ఉంటూ చుట్టుపక్కల గ్రామాలలో చిక్కు వెంట్రుకలకు బెలూన్‌లను అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. యాకోబు, అతని తల్లి, సోదరి, తమ్ముడు సంచార జీవితం గడుపుతూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 16వ తేదిన యాకోబు తన అక్కతో కలిసి లక్ష్మీపురం వచ్చారు. లక్ష్మీపురం గ్రామంలో చెరోక వైపు వెళ్లారు. ఆ రోజు నుంచి యాకోబు కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు వెతుకసాగారు. ఈ క్రమంలో శుక్రవారం రోజున లక్ష్మీపురం గ్రామ సమీపంలోని బావిలో యాకోబు మృతదేహం కనిపించింది. దీంతో లక్ష్మీపురం గ్రామస్తులు ప్రొద్దుటూరులో ఉంటున్న కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో కుటుంబ సభ్యులు బావిలో నుంచి మృతదేహన్ని తీసి స్వగ్రామమైన కాజీపేటకు తీసుకువెళ్లారు. అయితే యాకోబుకు మానసిక పరిస్థితి బాగోలేదని, పైగా ఫిట్స్ ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. మంచినీళ్లకు వెళ్లి ప్రమాదవశాత్తూ బావిలో పడి మృతి చెంది ఉంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలంలో గుండెపూడి పంచాయతీలో శుక్రవారం జరిగిన గోగుల గోపాల్ రావు కోటేశ్వరమ్మ దంపతుల కుమారుడు అశోక్ రమ్య వివాహ వేడుకల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కంచర్ల హరీష్, జావాది వీర రాఘవులు, గాదే కృష్ణయ్య, గోగుల వెంకటేశ్వరరావు, జావాది శ్రీనివాసరావు, మాడుగుల నాగరాజు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ముస్లిం మైనార్టీల నిరసన

**-భారీ ప్రదర్శనలు.. మానవహారాలు**
**-ఖమ్మంలో భారీ ర్యాలీ**




**ప్రజాపక్షం/ఖమ్మం :** లౌకిక రాజ్యాంగం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025కు వ్యతిరేకంగా శుక్రవారం ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు ఆందోళన నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని రక్షించండి దేశాన్ని పరిరక్షించండి అనే నినాదాలతో ప్లేకార్డులు ప్రదర్శిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రదర్శన జరిగింది. వైరా, మధిర, కూసుమంచి, నేలకొండపల్లి, ఇల్లందు తదితర ప్రాంతాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు అంశాలకు సంబంధించి సుప్రీం కోర్టు యధాతథ స్థితిని కొనసాగించాలని తీర్పునిచ్చిందని ముస్లిమేతరులకు వక్ఫ్ బోర్డులో స్థానం కల్పించడంపై హైకోర్టు వ్యాఖ్యాలను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని మతపెద్దలు కోరారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుపట్టిన నేపథ్యంలో వక్ఫ్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ముస్లిం సోదరుల మానవహారం నిరసన కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలతో పాటు వివిధ కుల సంఘాలు మద్దతునిచ్చాయి. ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, అవాజ్ జిల్లా కార్యదర్శి గౌస్, ముక్తి అమీర్‌జా, రసూల్, అబ్దుల్ రషీద్, ముక్తి జలాలుద్దీన్, మౌలానా మహ్మద్, అహ్మద్ ఖాస్మి, సాధిక్, రహూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆర్టిసి సిబ్బంది ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్, మెకానికల్ ) మల్లయ్య తెలిపారు. శుక్రవారం ఖమ్మం కొత్త బస్టాండ్ నందు కర్టసీ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు గులాబీ పువ్వు అందించి శుభాకాంక్షలు తెలపడంతో పాటు టిజిఎస్ ఆర్టిసి లోగో, యాప్స్ గల క్యూఆర్ కోడ్ కీచైన్‌లను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగాడిప్యూటీ ఆర్ఎం మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శుక్రవారం టిజిఎస్ ఆర్టిసి నందు కర్టసీ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. మర్యాద అనేది మనిషికి ఉన్న అన్ని సద్గుణాల్లో గొప్ప గుణమని ఆయన తెలిపారు. మనుషుల మధ్య సంబంధాలు పెరిగేందుకు కర్టసీ డే దోహదపడుతుందన్నారు. ఆర్టిసి ఉద్యోగులు, సిబ్బంది ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టిసి ద్వారా అందిస్తున్న సేవల గురించి ప్రయాణికులకు వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్టిసిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ దినేష్‌కుమార్, బస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా దేవాలయాల నూతన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం

**- మారెమ్మగుడి చైర్మన్‌గా వీరారెడ్డి,**
**సంగమేశ్వరుని చైర్మన్‌గా రావోజి**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం తీర్థాలలోని సంగమేశ్వరుని, ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని మారెమ్మగుడి ఆలయాలకు నూతన పాలకమండలిలు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశాయి. సంగమేశ్వరుని ఆలయ పాలకమండలి చైర్మన్‌గా భూక్య రావోజి, సభ్యులుగా భూక్య సేవ్యా, బోజెడ్ల లలితమ్మ, బండారు నాగేశ్వరరావు, మాలోత్ వెంకటేశ్వర్లు, సింగిరెడ్డి బోస్‌రెడ్డి, మద్దెల ఉప్పలయ్య... మారెమ్మగుడి చైర్మన్‌గా తిప్పిరెడ్డి వీరారెడ్డి, సభ్యులుగా బానోత్ భాస్కర్, దండి రామారావు, కీర్తిలక్ష్మి నారాయణ, కుసుమ రాజ్ కుమార్, నాగండ్ల ఉపేందర్, భట్టు చలమయ్య, చీకటి శ్రీనివాసరావు, వీర్ల వెంకయ్య, అజ్మీరా వెంకన్న, కందుల అబ్బిరెడ్డిలతో దేవాలయ ఇఓలు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యి జరిపించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ పాలేరునియోజకవర్గ నాయకులు లింగా వెంకటనారాయణ, మండల నాయకులు పెండ్లి నర్సిరెడ్డి, ఆళ్ల నాగిరెడ్డి, వి. రామాచారి, మద్దులపల్లి మార్కెట్‌కమిటీ చైర్మన్ భైరు హరినాథ్‌బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట్‌రెడ్డి, నాయకులు బోడ వెంకన్న పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర






**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలంలోని మల్లవరం, రొంపిమళ్ళ గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజ్యంగ పరిరక్షణ యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, భారత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్‌గాంధీ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర రెండవరోజు విజయవంతంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా స్వాతంత్రం తెచ్చిన జాతి పిత మహాత్మాగాంధీని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానించిన భారత ప్రధాని మోడీ, అమిత్‌షాలు భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి విధ్వంస, వినాశకరమైన విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించటం జరుగుతుందని, దీనిలో భాగంగా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలందరికి సమాన న్యాయం జరిగే విధంగా పరిపాలన కొనసాగుతుందని, ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుంప వెంకటేశ్వర్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, కరివేద రామారావు, దుర్గాభావని, బొగ్గుల కృష్ణారెడ్డి, కొంగర వెంకటేశ్వరరావు, గొల్లమండల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రఘునాథపాలెం ఆర్‌సిఎం విచారణలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా శుక్రవారం రఘునాథపాలెం విచారణ పరిధిలో ఉన్నటువంటి కోయచలక, రేగులచలక, వేపకుంట్ల, రఘునాథపాలెం గ్రామాల్లో సిలువ యాత్ర నిర్వహించారు. ఈ సిలువ యాత్రలో ముఖ్య అతిథులుగా క్రీస్తు జ్యోతి కాలేజ్ తల్లాడ ప్రిన్సిపాల్ రెవరెండ్ పాదర్ కొరివి తోమస్, కొమరవల్లి జోసఫ్ పాల్గొన్నారు. ఏసుక్రీస్తు పాటలతో యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు తూరుగంటి సూర్యం, లాలు, అనిల్, భరత్, నాగేశ్వరరావు, గాజుల కృష్ణారావు, గాజుల ముత్తయ్య, గాజుల నర్సింహారావు, కొంద్రు రాంబాబు, గాజుల గోపాలరావు, ఆయా గ్రామాల ఉపదేశులు, విచారణ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని 30వ డివిజన్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులను మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో సిపి కార్యాలయం ఎదురుగా ఉన్న బోసుబొమ్మ రోడ్డును విస్తరించడం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లలో పునరావాసం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ప్రాంతంలో ఇండ్లను తొలగించి సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు మేయర్ తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల పేర్ల బోర్డులను తొలగించాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి, ఏఈ తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్ధనలు



**ప్రజాపక్షం/చింతకాని :** గుడ్ ఫ్రైడే సందర్భంగా చింతకాని మండల వ్యాప్తంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పలు చర్చిల్లో తెల్లవారుజామునుంచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. చింతకాని ఆర్‌సీఎం చర్చి ఫాదర్ రెవరెండ్ రాఫేల్ మాట్లాడుతూ మానవాళి కోసం ఏసు సిలువను వేలాడిన రోజును గుర్తుచేసుకున్నారు.మండలకేంద్రంలో ఏసు సిలువను మోసినతీరుగా ప్రత్యేకంగా శిలువ ధారణ చేశారు . రోడ్డుపైన శిలువను మోశారు.ఈ కార్యక్రమంలో క్రైసకతవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి



**ప్రజాపక్షం/ మధిర :** అమ్మా ఫౌండేషన్, గ్రేస్ హాస్పటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మధిర టివిఎం హైస్కూల్ నందు శనివారం జరిగే మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణగుప్తా కోరారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు మధిర పట్టణంలోని ప్రజల సౌకార్యర్థం గ్రేస్ హాస్పటల్ హైద్రాబాద్, అమ్మా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో గుండె, షుగర్‌కు సంబంధించిన వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. మధిర మండల, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అద్దంకి రవికుమార్, తూమాటి నవీన్‌రెడ్డి, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, కర్నాటి రామారావు, జహంగీర్, మొండితోక సుధాకర్, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మోహన్‌రావుకు మాతృవియోగం



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలం దేశినేనిపాలెం మాజీ సర్పంచ్ మందలపు మోహన్‌రావు తల్లి మందలపు సరస్వతీ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొండితోక జయాకర్, టౌన్ అధ్యక్షులు రావూరి శ్రీనివాస్, పల్లపోతుల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కోతారి రాఘవరావు, గద్దల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుంచి ఆర్థిక తోడ్పాటు హర్షణీయం



**-కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని**
**-256 మందికి లబ్దిదారులకు**
**రూ.1.56కోట్ల విలువ గల చెక్కులు అందజేత**

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** అత్యవసర పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యంచేయించుకొని ఆర్థికంగా నష్టపోయిన పేదలకు అదేవిదంగా ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 170 మంది లబ్దిదారులకు చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 69.50లక్షల విలువ చేసే చుక్కులను అదేవిదంగా 86 మంది కల్యాణ లక్ష్మిషాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.86.86 లక్షల విలువైన చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం మంజూరు మరింత వేగవంతం చేయాలనీ, రూ.60వేల సీలింగ్ విధానాన్ని రద్దు చేసి పూర్తి ఖర్చులను లబ్దిదారులకు అందించాలన్నారు. ఆడబిడ్డలకు వివాహం చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలని కల్యాణ, లక్ష్మిషాదిముబారక్ పథకం ఆసరాగా నిలుస్తోందని, ఈ పథకం అమలులో సాంకేతిక లోపాలను సరిచేసి ధరఖాస్తుదారులందరికి అందించాలని, ఎన్నికల హామీని పూర్తి స్థాయిలో అమలు చేసి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం నుంచి అర్ధక సాయంపొందిన లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కెఆర్కె వి.ప్రసాద్, కొత్తగూడెం డిప్యూటీ తహసీల్దార్ అంజద్, మున్సిపల్ కమిషనర్ సుజాత, పిఏ సురేష్, నాయకులు చంద్రగిరి శ్రీనివాస రావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వంగ వెంకట్, జి.వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, ఎస్కె ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మ, రమణమూర్తి, లగడపాటి రమేష్, మిర్యాల రాము, రాంబాబు, ఖయూమ్, శ్రావణ్, అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుంది..



**ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్**

**ప్రజాపక్షం/వైరా:** వైరాలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లీం మైనార్టీలకు వ్యతిరేకంగా నూతనంగా ప్రవేశపెట్టిన వక్స్‌బోర్డు చట్టాన్ని ఎత్తివేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు ముస్లీం మైనార్టీలు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు జెండాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. నిరసన ర్యాలీలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అఖిలప రాజకీయ పార్టీల నాయకులు ముస్లీం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, నల్ల చట్టాలతో ప్రజల ఆస్తులను దోచుకుంటుందని విమర్శించారు. ముస్లీం మైనార్టీలకు చెందిన ఆస్తులను దోచుకునేందుకు నూతన చట్టాలను తీసుకొచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాలను రద్దు చేయకపోతే మరింత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. బిజెపి వ్యతిరేక విధానాల వలన సామాన్యులు మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శి యర్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, జైపాల్, ఫణితి సైదులు, వీరంశెట్టి సీతారాములు, జాలాది రామకృష్ణ, దార్న రాజశేఖర్, కట్ల సంతోష్, సిపిఎం జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బిఆర్‌ఎస్ నాయకులు మద్దెల రవి, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ముస్లీం మైనార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

**ప్రజాపక్షం/ఇల్లెందు:** సీతారామ ప్రాజెక్టు నీళ్ల విషయమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఉమ్మడి ఖమ్మం జిల్లా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడాలని ఆదేశాల మేరకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, గోపగాని శంకర్రావు బండారు మోహన్‌రావుల జలసౌధలో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో మంత్రిని కలిశారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందుమహబాద్‌డోర్నకల్ నియోజకవర్గాలకివ్వాలని అఖిలపక్షనేతలు, అధికారులను కలిసి ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో గతనెల18న అసెంబ్లీ జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో తనను పిలిపించినట్లు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసినట్లు తెలిపారు. ఈ మేరకు స్పందించిన మంత్రి ఉత్త



మ్‌కుమార్‌రెడ్డి తొందరలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా అఖిలపక్షం నేతలతో సమావేశం ఏర్పాటుచేసి ఆహ్వానిస్తామని చెప్పినట్లు తెలిపారు.

# వ్యవసాయ బావిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** మండల పరిధిలోని మేడిదపల్లి గ్రామ సమీపంలో వ్యవసాయ బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడిదపల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహాన్ని స్థానిక గ్రామ ప్రజలు శుక్రవారం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో కలిసి వెళ్లి బావిలో ఉన్న మృతదేహాన్ని వెలికి తీసి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతదేహాన్ని భద్రపరిచారు. మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 30 నుంచి 35 సంవత్సరాలు ఉంటుందని మృతుడు ఎరుపు



రంగు టీ షర్టు నలుపు రంగు నిక్కర్ ధరించి ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతుడు కొంతకాలంగా మేడిదపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో యాచించుకుంటూ ఉంటున్నాడని తెలిపారు. అతనిని గుర్తించిన వారు ఎవరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ జగదీష్ తెలిపారు.

# సిలువ మార్గంలో సిలువ మోసిన ఫణితి సైదులు



**ప్రజాపక్షం/వైరా:** గుడ్‌ఫ్రైడే సందర్భంగా వైరాలో జరిగిన సిలువ మార్గం కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఫణితి సైదులు, మాజీ కౌన్సిలర్ ఫణితి ఉష పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైదులు సిలువ మార్గంలో సిలువ మోస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# గ్రేడ్2 కమీషనర్‌గా చింతా వేణు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ కమీషనర్‌గా గత సంవత్సర కాలం పైగా విధులు నిర్వహిస్తున్న మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు గ్రేడ్2 కమీషనర్‌గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణుకు పలువురు మున్సిపాల్ సిబ్బంది, రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ గ్రేడ్2 కమీషనర్‌గా ఎంపికకావడం ఎంతో ఆనందాన్ని కలిగిందని ప్రజలకు మరింత సేవలు చేస్తానని ఆయన తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో సిలువ మార్గం



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో సిలువ మార్గం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ బహిరంగ సిలువ మార్గానికి వైరా మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొని క్రైస్తవులతో కలిసి సిలువ ఎత్తుకొని ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాలి పాపాలను ఆయన తనపై వేసుకొని సిలువ మరణం పొందారని అన్నారు. యేసుప్రభు చూపినటువంటి శాంతి, దయ, కరుణ, సేవ మొదలగు గుణాలను ఆయన మానవాళికి అందించారని తెలిపారు. అంతేకాకుండా ఎవరైతే పేదలకు సహాయం చేస్తారో అక్కడ నేను ఉంటానని, ఇతరులకు చేసే సహాయం నాకే సహాయం చేసినట్టే అని ఆయన అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు మద్దెల రవి, అప్పం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని కోత్తకోతురు గ్రామంలోని కల్వరి ప్రేమ ప్రార్థన మందిరం లో పాస్టర్ శాలేంరాజు ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను నిర్వహించారు. సంఘుస్తూలకు ఏసు సిలువ పై పలికిన ఏడు మాటలు గురించి వివరించారు. అదే విధంగా చెరువుమాధారం లో పాతిమా మాతా దేవాలయం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. నందిగామ జానీ అనే భక్తుడు ఏసు ప్రభువు వేష ధారణ లో విశేషంగా ఆకట్టుకున్నాడు. ఏసు ప్రభువు ఆనాడు పడ్డ కష్టాలను కళ్లకు కట్టినట్లుగా చూపించారు. ఈ కార్యక్రమంలో విచారణ పాధర్ తొండల ప్రాన్సిస్, పాధర్ బొల్లికొండ జయరాజు, సంఘం పెద్దలు సూరేపల్లి వేణునాధం, నందిగామ సత్యం, సూరేపల్లి ప్రసాద్, నందిగామ రవి, గట్టిగుండ్ల రవి తదితరులు పాల్గొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# పెద్దగొల్లగా నారాయణ




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో పెద్ద గొల్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం గ్రామం లోని కనకబండి సీతారాములు ఇంటి వద్ద యాదవ్ సంఘం మీటింగ్ ను సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత పెద్ద గొల్లగా నేను వుంటా అంటూ కొంతమంది ముందుకు రాగా యాదవ్ సంఘం పెద్దలు అందరూ మాట్లాడి బాలిన చిన్న నారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను అమలు చేసుకొని ఆమోదించారు. ఈ సమావేశంలో గొర్రెల పెంపకం దారుల సంఘ అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్, కార్యదర్శి నూక వేంకటేశ్వరరావు, యాదవ్ సంఘం అధ్యక్షుడు కనకబండి రమేష్, బోల్లం సత్యనారాయణ, కనకబండి కనక నాగరాజు, బుర్ర నాగభూషణం, పోదిల లచ్చులు, నూక నాగయ్య, మల్లెబోయిన శ్రీనివాస్ రావు, కృష్ణంరాజు, కోటయ్య, చల్లా నాగరాజు మల్లేబోయన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో గల సబ్ స్టేషన్ మెయింటినెన్స్‌లో భాగంగా..ఏదులాపురం, శ్రీరామ్‌నగర్, వరంగల్‌క్రాస్‌రోడ్, ఆటోనగర్, మారుతినగర్, ఏదులాపురం క్రాస్‌రోడ్, కోదాడక్రాస్‌రోడ్, గుర్రాలపాడు, మద్దులపల్లి, తెల్దారుపల్లి, తల్లంపాడు పంచాయతీపరిధిలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ జిల్లా ప్రభాకర్‌రావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8గంటల నుంచి మద్యాహ్నం 10గంటలకు సరఫరాలో అంతరాయం ఏర్పడునందని, గృహ, ఇండస్ట్రియల్ వినియోగదారులు, వ్యవసాయదారులు సహకరించాలని కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి

**-మంజూరైన ప్రతి పైసాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నాం**
**-నూతన భవనాల నిర్వహణను అధికారులు పర్యవేక్షించాలి**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**
**రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే**





**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు, వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతిపైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16 లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20 లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు వ్హావనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తుసుకున్నామన్నారు. ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంబాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నామని, వీటికోసం రూ.10 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టాన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహాశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడివోలు హాంకు బాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ, వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాంద్ర మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్, నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కల్పించే చట్టం ‘భూ భారతి’

**-ఏళ్ల తరబడి ఉన్న భూ సమస్యలకు పరిష్కారం..**
**-గత ధరణిలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడ్డ వైనం..**
**-రైతులకు అవగాహన సదస్సులో**
**కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎమ్మెల్యే పాయం**




**ప్రజాపక్షం/పినపాకః** ప్రజల కోసం, ప్రత్యేకంగా రైతుల భూములపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ అన్నారు. పినపాక మండల కేంద్రంలోని జి.వి.ఆర్ కల్యాణ మండపంలో భూ భారతి చట్టం అవగాహన సదస్సును పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుతో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకుంటే నిర్దేశించిన సమయంలో స్థానిక తహశీల్దార్‌లు పరిష్కరిస్తారన్నారు. ఈ చట్టం ద్వారా భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి రెవెన్యూ శాఖను బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలట్ స్టడీ కోసం ప్రత్యేకించి కొన్ని మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపుతుందని పేర్కొన్నారు. వివాదాలకు తావు లేకుండా రైతుల భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ కొత్త చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణలకు ఆస్కారం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయనున్నట్లు చెప్పారు. వారసత్వంగా వచ్చిన భూములకు ముందు సమగ్ర విచారణ చేస్తామన్నారు. గ్రామ స్థాయిలోని సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. భవిష్యత్తులో ప్రజల భూ సమస్యలు తలెత్తకుండా భూ భారతితో చెక్ పెట్టవచ్చన్నారు. భూమి రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్ లో భూ మ్యాపింగ్ నమోదవుతుందని తెలిపారు. భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్టు చెప్పారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చట్టంలోని ముఖ్యాంశాలను కలెక్టర్ స్వయంగా సమావేశంలో వివరించారు. మండలానికి చెందిన రైతుల నుంచి భూ సంబంధిత ఫిర్యాదులు స్వీకరించి వాటిపై సమీక్షించి పరిష్కార విధానాలను తెలిపారు. రైతులు అడిగిన ప్రతి సమస్యకు కలెక్టర్ సవివరంగా వివరణ ఇచ్చారు. భూభారతి చట్టంపై తహాశీల్దార్లు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానంగా జీవించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా చట్టాన్ని అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన భూభారతి పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం మరో 14 అంశాలను పొందుపరిచిందని తెలిపారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా ఏడాదిలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. భూమి విలువ రూ.5లక్షల లోపు ఉంటే ఆర్డీఓ స్థాయి, రూ.5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం ఉందని తెలిపారు. ఇక నుంచి పరిశీలించిన తర్వాతనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిస్తారని తెలిపారు. మే 1 నుంచి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2నుంచి పట్టాలు ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ ప్రభుత్వంభూ భారతి చట్టాన్ని తెచ్చిందని దీని ద్వారా రైతులకు సరైన న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణిలో చాలా పొరపాట్లు జరిగాయని, అర్హులైన రైతులు నష్టపోగా పాలకులు వేల ఎకరాల భూమిని కబ్జా చేశారని అన్నారు. ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. అధికారులు గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ఈ చట్టంతో కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, ఏడిఏ తాతారావు, తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఏపీఓ వీరభద్రస్వామి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మండలానికి చెందిన వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# వైరాలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు

**సిలువ మార్గంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**



**ప్రజాపక్షం/వైరాః** వైరాలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా సిలువ మార్గం, ప్రత్యేక ప్రార్ధనలు శుక్రవారం నిర్వహించారు. యేసుక్రీస్తు పొందిన సిలువ శ్రమలను, ప్రజలకు తెలియజేస్తూ సిలువను మోస్తూ సిలువను ఆరాధిస్తూ ప్రదర్శనగా సిలువ మార్గం నిర్వహించారు. యేసు మరణం ప్రజల పాప విమోచనకు కారణమైన మరణం, కావున ఈ శుక్రవారాన్ని శుభదాయకం అని క్రైస్తవులు నమ్ముతారు అనే ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. వైరా పాత బస్టాండ్ వద్ద సిలువ మార్గంలో పాల్గొని సిలువను మోసారు. ఈ సిలువ మార్గంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ మాజీ చైర్మన్ జైపాల్, కాంగ్రెస్ పట్టణ, మండల కాంగ్రెస్ అద్యక్షులు ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడ్డి, ఫణితి సైదులు, వీరంశెట్టి సీతారాములు, దార్న రాజశేఖర్, ఫణి శ్రీను, కట్ల సంతోష్, పమ్మి అశోక్, బిడికె.రత్నం, జవ్వాజి నాగరాజు, అంబర్లపూడి మురళి తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు తరలి రండి

**-మాజీ ఎంఎల్ఎ చంద్రావతి**

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత రాష్ట్ర సమితి రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న జరిగే సభకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రావతి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం చంద్రావతి పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దశాబ్ద కాలంపాటు మహిళలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్‌ఎస్ తీసుకువచ్చిన బతుకమ్మ చీరల పథకానికి తిలోదకాలు ఇచ్చిందని కేవలం ఉచిత బస్సు పథకంతో మహిళలను వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. మహిళలకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వంలో చెబుతున్న ఏ పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదని చంద్రావతి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం చెందడంతో ప్రజాల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన బిఆర్‌ఎస్‌కు తిరిగి అధికారం తథ్యమని, ఈ నేపథ్యంలో జరగనున్న రజతోత్సవ సభకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని చంద్రావతి కోరారు. చంద్రావతి కేసిఆర్, కవితతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# నేడు భూ భారతిపై సెమినార్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భూ భారతి చట్టంపై ఖమ్మంలో సెమినార్ నిర్వహిస్తున్నట్లు గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం డిపిఆర్‌సి భవన్ నందు ఈ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మంజిల్లా పూర్వ విఆర్‌వోలు, విఆర్‌ఏలు పాల్గొనాలన్నారు. ఈ సెమినార్‌కు రెవెన్యూ ప్రముఖులు హాజరై భూ భారతి చట్టం విధి విధానాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఉమ్మడి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పూర్వ విఆర్‌వో, విఆర్‌ఏల నుండి పదోన్నతులు పొందిన వారికి విధులు, బాధ్యతలపై ప్రత్యేక సెమినార్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిపివోల విధులు, బాధ్యతలపై, భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టం, మానవ విలువలు, సంబంధాలు, ఉద్యోగుల సర్వీస్ రూల్స్, హక్కులు తదితర అంశాలపై అనుభవజ్ఞులైన వారిచే అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ః** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీలలోని చర్చ్‌ల ఆధ్వర్యంలో క్రైస్తవులు అత్యంత పర్వదినంగా జరుపుకునే గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా... కరుణగిరి చర్చ్‌లో, దారేడు చర్చ్ తరుపున అక్కడి నుంచి దానవాయిగూడెం వరకు విశ్వాసులు సిలువ మార్గాన్ని అనుసరించారు. ఈ కార్యక్రమాలలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్, కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాద్‌రాజు, ఫాదర్లు తప్పెట శౌరి, విజయ్‌కుమార్, మత గురువులు, సిస్టర్స్, బ్రదర్స్, సంఘం బాధ్యులు, ఏవైఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ ఉసికల రవి, సిపిఐ మండల నాయకులు ఆరెంపుల కృష్ణ, ప్రవీణ్, కోటి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



